# నినాదం

నిఖార్సైన జర్నలిజం

హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి

శనివారం, ఆగస్టు 15, 2026
పేజీలు : 8




## దేశ ప్రజలను చైతన్య పరిచేందుకే ప్రచార యాత్రలు

**సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**

**జవహర్ నగర్, ఆగస్టు 14(నినాదం):** దేశ ప్రజలను చైతన్యపరిచేందుకే ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నామని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. బిజెపి కార్పొరేట్ విధానాలకు పాతర వేద్దామని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్హెచ్చరించారు. ప్రజా సమస్యలే పరిష్కార దిశగా సీపీఐ నిర్వహిస్తున్న పాదయాత్రనుపురస్కరించుకొని శు క్రవారం జవహర్ నగర్ లో సీపీఐ కాప్రా మండల కార్య దర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో పాదయాత్ర ను నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఉమా మహేష్,తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ దేశ ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రచార యాత్రలుచేపట్టామని, సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్లతో కార్మికుల పొట్టను కొడుతున్న ప్రధానీ నరేంద్రమోదీకి తగదన్నారు. జవహర్ నగర్ ప్రధాన సమస్య అయిన పేదలకు ఇంటి యాజమాన్య హక్కుల కల్పనకై పోరాడతామని తెలిపారు. నర్సింహా, వెంకటాచారి, స్వరూప, ఎల్లయ్య, వెంకటేష్, కిరణ్, కురుమయ్య, సూర్యం, రాజు, పాల్గొన్నారు.

### చిన్నారుల చిరునవ్వుల కోసం

## గొడుగుల పంపిణీ

**మంచిర్యాల, ఆగస్టు 14 (నినాదం):** మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా సింగపూర్‌లో చిన్నారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే మానవీయ ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.సింగపూర్ మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, మాజీ ఎంపీటీసీ లాట్కూరి రాజలింగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### పండగ సాయన్న జయంతిని

## అధికారికంగా నిర్వహించాలి

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 14 (నినాదం):** తెలంగాణ సమాజంలో నిజాం నిరంకుశత్వానికి, భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ సామాజికవర్గ ప్రజాప్రతినిధులు, అగ్రనేతలు, కుల సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, మాజీ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ తదితర నాయకులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి ప్రత్యేకంగా వినతిపత్రం సమర్పించారు. ఈ భేటీ సందర్భంగా తెలంగాణ ఉద్యమ చరిత్రలో,



ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ పోరాటంలో పండగ సాయన్న సేవలను సీఎం రేవంత్ రెడ్డికి నేతలు వివరించారు. భూస్వాముల దోపిడీ నుంచి ధాన్యం బస్తాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిన తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండగ సాయన్న స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముదిరాజ్ సామాజికవర్గ నేతల విన్నపంపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు.



-2లో

### వ్యక్తిని కొట్టి చంపిన

## సహచర డెలివరీ బాయ్ అరెస్ట్

**రాజేంద్రనగర్,ఆగస్టు 14 (నినాదం):** పాత కక్షల నేపథ్యంలో ఇద్దరు డెలివరీ బాయ్స్ మధ్య జరిగిన గొడవ ఒకరి ప్రాణం తీసింది. సమాచారం అందుకున్న నర్సింగి పోలీసులు కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నర్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...



కోకాపేట్‌కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ సమద్ (28), నర్సింగికి చెందిన మొహమ్మద్ తురాబుద్దీన్ అలియాస్ బాబన్ (28) ఇద్దరూ బ్లింకిట్ సంస్థలో డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య కొంతకాలంగా పాత వివాదాలు నడుస్తున్నాయి.ఈ క్రమంలో ఈ నెల 13న రాత్రి సుమారు 9:00 గంటల ప్రాంతంలో నర్సింగి – పుప్పాలగూడ మార్గంలోని గీతాంజలి వేదిక స్కూల్ ఎదురుగా ఉన్న బ్లింకిట్ స్టోర్ వద్ద ఇద్దరి మధ్య మళ్లీ తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆవేశానికి లోనైన తురాబుద్దీన్.. సమద్‌పై చేతులతో దాడి చేసి, బలంగా వెనుకకు నెట్టివేశాడు. దీంతో తీవ్రంగా కిందపడిపోయిన సమద్ అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు.గమనించిన స్థానికులు అతడిని వెంటనే నర్సింగిలోని జాస్మిన్ ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు సమద్ అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.మృతుడి తండ్రి మొహమ్మద్ షకీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. నమోదు

-2లో

### న్యూ శివాలయ నగర్

## కాలనీ అభివృద్ధికి సహకారం అందిస్తా



**- కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని న్యూ శివాలయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సందీప్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సందీప్ రెడ్డి

-2లో

## మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు, జరిమానాలు



**ఆమనగల్లు, ఆగస్టు 14(నినాదం):** ఆమన్‌గల్లు మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్యం, పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ధాబాలు, చికెన్ సెంటర్లలో తనిఖీలు చేపట్టి, పారిశుధ్య నిబంధనలు పాటించని వాటిపై రూ.10,000 వరకు జరిమానాలు విధించారు. ట్రేడ్ లైసెన్స్ లేని ఆటోమొబైల్ షోరూమ్‌లపై కూడా చర్యలు తీసుకున్నారు. బస్‌స్టాండ్ ప్రాంతంలో ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్ సమస్యలపై హెచ్చరికలు జారీ చేశారు.

## న్యూ శివాలయ నగర్ కాలనీ అభివృద్ధికి సహకారం అందిస్తా

**మొదటి పేజీ తరువాయి...** అభినందనలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని, ప్రభుత్వం తరఫున కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ న్యూ శివాలయ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గనికి చెందిన పలువురి శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో న్యూ శివాలయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్ రెడ్డితో పాటు ప్రదీప్, రేవంత్ కుమార్, జానకిరామ్, కరుణాకర్, రవి, శ్రీనివాస్, విజయ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగిల్లు శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని కొట్టి చంపిన సహచర డెలివరీ బాయ్ అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి...** చేసి దర్యాప్తు ప్రారంభించారు. సైబరాబాద్ కమిషనరేట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నర్సింగి సీఐ బృందం ఘటనా స్థలంలో సేకరించిన జజుం ఫుటేజ్ ఎలక్ట్రానిక్ ఆధారాల సహాయంతో నిందితుడు తురాబుద్దీన్‌ను అరెస్ట్ చేసింది. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరిచారు. హింసాత్మక నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యం

**-అభివృద్ధి బాటలో మంచిరామి గ్రామం**

**సుల్తానాబాద్, ఆగస్టు 14(నినాదం):** ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దరమే తన లక్ష్యమని మంచిరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి అభ్యర్థన మే రకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయ డంతో శుక్రవారం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ ప నులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో రోడ్ల సమ స్యకు పరిష్కారం చూపేలా నిధులు మంజూరు చేయించిన సర్పంచ్ లక్ష్మి కృషికి గ్రామస్థులు హ ర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ ర మణారావు దృష్టికి సర్పంచ్ తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి నిధులు సమకూరడం, సీసీ రోడ్ల ప నులు ప్రారంభం కావడంపై ఎమ్మెల్యే విజయ ర మణారావు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకల్పనకు కృషి చే స్తున్న సర్పంచ్ ఉప్పు లక్ష్మిని అభినందించారు. గ్రామ అభివృద్ధిలో ఇదే స్ఫూర్తితో మరిన్ని కా ర్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఐడిఒసి ప్రాంగణంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారని, ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొంటారని చెప్పారు. కాబట్టి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు సజావుగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమ వేడుకల వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు, సరిపడ మంచి నీరు, మీడియా, అధికారులకు కుర్చీలు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు.

**-లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ**

రాష్ట్ర ప్రభుత్వం (9) భద్రత ఏర్పాట్లతో రూపొందించిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఆగస్టు 15న మధ్యాహ్నం 2.00 గంటలకు ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో ముఖ్య అతిథి పట్నం మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో మధ్యాహ్నం 2.00 గంటలకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన వెంటనే వనపర్తి జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, పరిపాలన అధికారి భాను ప్రకాష్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నాట్య నీరాజనం

**-దేశభక్తి నృత్య ప్రదర్శనలతో స్వాతంత్ర్య స్ఫూర్తికి సెల్యూట్**

**-రవీంద్రభారతిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**-అంతర్జాతీయ అవార్డు గ్రహీత రామగిరి లావణ్య గౌరవ అతిథిగా..**



**గోదావరిఖని, ఆగస్టు 14 (నినాదం):** స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి భావాలను చాటేలా ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వంద ప్రపంచ రికార్డులను సాధించిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వేడుకల్లో ప్రత్యేక నాట్య ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

2 వేల మంది సమరయోధుల చిత్రపటాల సేకరణ

సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన పెద్దపల్లి జిల్లా ముస్త్యాల మాజీ సర్పంచ్, అంతర్జాతీయ అవార్డు గ్రహీత రామగిరి లావణ్య ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలనే సంకల్పంతో ఆమె సుమారు 2 వేల మంది సమరయోధుల చిత్రపటాలను సేకరించడం విశేషమని నిర్వాహకులు పేర్కొన్నారు.

దేశభక్తి నృత్యాలతో ప్రత్యేక సందేశం

రవీంద్రభారతిలో జరగనున్న ఈ కార్యక్రమంలో కళాకారులు స్వాతంత్ర్య పోరాట ఘట్టాలు, సమరయోధుల త్యాగాలు, జాతీయ సమైక్యత, దేశభక్తి వంటి అంశాలను ప్రతిబింబించేలా నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు. కళా ప్రదర్శనల ద్వారా యువతలో దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించడంతో పాటు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.


సమరయోధుల కుటుంబాలకు ఘన స్వాగతం

ఈ వేడుకలకు కళాకారులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు, సామాజిక సేవకులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొననున్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించనున్న ఈ కార్యక్రమం స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటే వేదికగా నిలవనుంది.

# పండగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి....** పేదల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వీరుడిని గౌరవించుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, చారిత్రక ఆధారాలతో ప్రతి ఏటా అక్టోబర్ 22వ తేదీన పండగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇస్తూ అతిత్వరలో జి. ఓ విడుదల చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం పట్ల మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. పండగ సాయన్న జయంతిని అధికారికంగా ప్రకటించడం ద్వారా తెలంగాణలోని బహుజనుల, ముఖ్యంగా ముదిరాజ్ సామాజికవర్గ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని ఆయన కొనియాడారు. ముదిరాజ్ బిడ్డల సుదీర్ఘకాల ఆకాంక్షను గుర్తించి, వినతిపత్రం సమర్పించిన వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా నీలం మధు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ విజ్ఞప్తికి మద్దతుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ సామాజికవర్గ ప్రజలు, బహుజన సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో చొప్పరి శంకర్, మహబూబ్ నగర్ డీసీసీ సంజీవ్, ఖైరతాబాద్ డీసీసీ మోత రోహిత్, గుండ్లపల్లి శ్రీనివాస్, అల్లుడు జగన్, పిట్ల నగేష్, మద్దెల సంతోష్, మహేష్ సుంకరబోయిన, సాయన్న సేవాసమితి కృష్ణ. బలరాం, రాజశేఖర్, బక్క జనార్దన్, భీమ్ లక్ష్మణ్, పండగ బాలు, ఆగం పాండు, నిజ్జల రమేష్, ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ని తనిఖీ చేసిన ఎంఈవో ఎల్ పురన్ దాస్



**చేవెళ్ళ ఆగస్టు 14( నినాదం):-**
జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ని తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా పియం శ్రీ నిధుల దుర్వినియోగం అయిన కథనంలో భాగంగా పాఠశాలలోని అన్ని రికార్డులను,రిజిస్టర్ లను, నిధుల ఖర్చు వాటికీ సంబందించిన బిల్లులను తనిఖీ చేయడం జరిగింది.తనిఖీకి సంబందించిన రిపోర్ట్ ను ఉన్నతాధికారులకు పంపిస్తామని అదేవిదంగా అవకతవకలు జరిగినట్లు రుజువు అయితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు తనిఖీలో భాగంగా అంతారం ప్రధానోపాధ్యాయులు రామారావు గారు, ఇతర బృందం పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధన పై అవగాహన కలిగి ఉండాలి

**-వెల్స్పున్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐపీఎస్ శివం ఉపాధ్యాయ**



**చేవెళ్ళ ఆగస్టు 14( నినాదం):-**
రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ లోని వెల్స్పున్ లివింగ్ లిమిటెడ్, సమన్వయంతో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథి ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్లు ధరించాలని, కారు నడిపే వాళ్ళు ఖచ్చితంగా సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు... డ్రైవింగ్ చేసేటప్పుడు, ఫోన్ మాట్లాడకూడదని, పాదాచారులు రోడ్డు దాటుతున్నట్టు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ పై అవగాహన పెంచడమే లక్ష్యం అని అన్నారు.ఈ సదస్సులో ట్రాఫిక్ ఏసీపీ, చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

## 16న ఘనంగా బోనాల ఉత్సవాలు

**ఎల్బీనగర్, ఆగస్ట్ 14,(నినాదం):**

గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శ్రీ కోదండరాంనగర్ కాలనీలో ఈ నెల 16న బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ తెలిపారు.బోనాల వేడుకలు 33వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ కోరారు.

# ఘనంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ







చేవెళ్ల, ఆగస్టు 14(నినాదం):- దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటిచెప్పే "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేపీ చేవెళ్ల మండల అధ్య క్షుడు మున్నూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్ర మంలో పాఠశాలలు, కళాశాలల విద్యా ర్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండా లను చేతబూని దేశభక్తి నినాదాలతో సం దడి చేశారు. జాతీయ జెండాలతో నిర్వ హించిన కార్యక్రమం చేవెళ్లలో దేశభక్తి స్ఫూర్తిని చాటింది..ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లా డుతూ.. తిరంగా భారతదేశ స్వాతం త్ర్యం, గౌరవం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపుని చ్చారు.యువత దేశ భవిష్యత్తుకు వెన్నె ముక అని, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ భావన లను పెంపొందించడం అవసరమని నాయకులు పేర్కొన్నారు. "హర్ ఘర్ తిరంగా" వంటి కార్యక్రమాలు యువ తలో దేశం పట్ల గౌరవం, దేశసేవ పట్ల బాధ్యతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మరియు శ్రీశైలం యాదవ్ బీజేఎం రాష్ట్ర నాయకులు వైభవ్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు పడమటి మమతా మోహన్ రెడ్డి, చేవెళ్ల కౌన్సిలర్స్ అత్తెల్లి మనీష్, అనంత్ రెడ్డి, మీనాక్షి సత్యనారాయణ, పెద్దోళ్ల దయాకర్, ఆలూర్ సర్పంచ్ భాగ్య శేఖర్ నాన్చేరు సర్పంచ్ అశోక్ బీజేపీ సీనియర్ నాయకులు అంజనేయులు, కుంచం శ్రీనివాస్, శర్వలింగం, మాణిక్య రెడ్డి, కుమార్ గౌడ్ వెంకట్రాంరెడ్డి ఇంద్రసేన రెడ్డి అశోక్ వెంకట్ రెడ్డి అల్లాడ శ్రీనివాస్ రెడ్డి చేగురి ప్రవీణ్ రెడ్డి పత్తి సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి బూరన్ విట్టలయ్య నాగరాజు ఒడ్డే గణేష్ ,, శ్రీనివాస్ రెడ్డి జయసింహ, ,శివ కుమార్, నగేష్, కె మహేందర్ , ఎస్ కృష్ణ రెడ్డి ,బీరప్ప, ఉమ శంకర్ ,, రవి , తెలుగు శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, ప్రవీణ్ చారి , జి మధుసూదన్ రెడ్డి శ్రీకాంత్ శ్రీనివాస్ అభిలాష్ చంద్రయ్య గోవర్ధన్ కృష్ణ సంజీవరెడ్డి మధుమోహన్ రెడ్డి ధనుష్ రెడ్డి సందీప్ కృష్ణ రెడ్డి కృష్ణ పాగా వెంకటేష్ కేశపల్లి మహేందర్ మహేందర్ రమేష్ విసు అఖిల్ నరేష్ ఎబివిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**దుబ్బాక, ఆగస్టు 14 (నినాదం):**
దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.
నియోజకవర్గంలోని దీజ, రాజ, రాు, మైనారిటీ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఐటీఐలు, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, రైతాంగ సమస్యలు, పెన్షన్లు, చేనేత కార్మికులు, 22–ూ భూముల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. నియోజకవర్గంలోని అనేక హాస్టళ్లలో టాయిలెట్లు, కిటికీలు, తలుపులు, దుప్పట్లు వంటి కనీస వసతులు కూడా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనేక హాస్టళ్లు ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, రేషనలైజేషన్ పేరుతో ప్రచారం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారలేదని విమర్శించారు. రాజ, దీజ, రాు, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.

**ఎరువుల కొరతతో రైతుల ఇబ్బందులు**

రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ యూరియా, ణూూా ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతిరోజూ వందలాది మంది రైతులు తన క్యాంపు కార్యాలయానికి వచ్చి సమస్యలను వివరిస్తున్నారని తెలిపారు. అవసరమైన సమయంలో ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సాగునీరు, కాల్వల మరమ్మతులు, వ్యవసాయానికి అవసరమైన మద్దతు విషయంలోనూ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు.

**ప్రజావాణితో సమస్యలు పరిష్కారం కావడం లేదు**

ప్రజావాణి పేరుతో సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో మాత్రం విఫలమైందని ఎమ్మెల్యే విమర్శించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్నప్పటికీ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

**గ్రామీణ రహదారులపై దృష్టి సారించాలి**

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. చిన్నపాటి వర్షాలకే రోడ్లు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలకు, వృద్ధులు ఆసుపత్రులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

**అర్హులకు పెన్షన్లు అందించాలి**

పెన్షన్ల విషయంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని ఆరోపించారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన వారు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

**చేనేత కార్మికులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి**

దుబ్బాక నియోజకవర్గంలో వేలాది మంది చేనేత కార్మికులు తమ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత ఉన్నప్పటికీ అవసరమైన సర్టిఫికెట్లు అందక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే సర్టిఫికెట్లు జారీ చేసి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**22–ూ భూముల సమస్యకు పరిష్కారం చూపాలి**

22–ూ భూముల సమస్యతో రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. భూములను అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక, అవసరమైన సమయంలో వినియోగించుకోలేక ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పడం సరికాదని, నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన విధానం తీసుకురావాలని కోరారు.
హైదరాబాద్‌లో కూర్చొని పాలన సాగించడం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులు, విద్యార్థులు, వృద్ధులు, చేనేత కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు



**అల్వాల్, ఆగస్టు 14( నినాదం):** శ్రావణమాసం శ్రావణ మొదటి శుక్రవారం టెంపుల్ అల్వాల్ భారతీ నగర్ లో గలశ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సింగంపల్లిలో ఘనంగా లలితా త్రిపుర సుందరి హోమం



**ఆమనగల్లు, ఆగస్టు 14(నినాదం):**
ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలోని కాశీ విశ్వనాథ ఆలయంలో శుక్రవారం శ్రీ లలితా త్రిపుర సుందరి హోమ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్ర కలువ పూల హోమాన్ని ప్రత్యేకంగా నిర్వహించి అమ్మవారికి విశేష పూజలు చేశారు. హోమ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## డ్రోన్ మందు ప్రభావంతో దెబ్బతిన్న పత్తి పంట పరిశీలన





**ఆమనగల్లు, ఆగస్టు 14(నినాదం):**
ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో డ్రోన్ ద్వారా పిచికారీ చేసిన కలుపు మందు గాలికి కొట్టుకుపోయి దెబ్బతిన్న నాలుగు ఎకరాల పత్తి పంటను వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ తో కలిసి ఆయన పంట నష్టాన్ని అంచనా వేశారు. పక్క పొలంలో జొన్న పంట కోసం వాడిన మందు పత్తి పైరుపై పడటంతో ఈ నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడైన రైతు వసంత రవికి వ్యవసాయ శాఖ తరఫున ఉచితంగా పత్తి విత్తనాలు, పిచికారీ మందులు అందించి ఆదుకుంటామని ఏవో భరోసా ఇచ్చారు.మాజీ ఎంపీపీ  దావ ధనుంజయ్య, కమఠం బాలకిష్టయ్య ,దావ జంగయ్య, బంగరి గల్లా రామలింగయ్య, సాటు పవన్, లోడిగా శివ రైతులు పాల్గొన్నారు

# ఐఎన్‌టీయూసీ (ఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా మోమిన్ బాషా

**-కార్మికులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి**
**-ఐఎన్‌టీయూసీ (ఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మోమిన్ బాష**



**మల్కాజిగిరి, ఆగస్టు 14 (నినాదం) :** జిల్లాలోని కార్మికులకు, ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కార్మికులు పేదల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఐ ఎన్ యూ సీ(ఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోమిన్ బాష అన్నారు. నేషనల్ అధ్యక్షులు డిఆర్ హుశాలి ప్రసాద్ శర్మ ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి (ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బిజ్జుల రామకృష్ణ రెడ్డి, సీనియర్ జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రావణ్ గుప్తా ల ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ శ్రీ సాయి నగర్ కి చెందిన ఐ ఎన్ టి యు సి (ఇండియన్ ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్ (ఫెడరేషన్) ఐ ఎన్ టి యు సి (ఎఫ్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా మోమిన్ భాష ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతా జిల్లాలోని కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ పనిచేస్తుందని అన్నారు. జాతీయ స్థాయిలో పనిచేస్తున్న ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ కృషి చేస్తుందని తెలిపారు. కార్మికులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం (బిఓసి) రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని, ప్రభుత్వం కార్మిక సంక్షేమ మండలి ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు, గుర్తింపు కార్డులు తదితర ప్రయోజనాలను అర్హులైన ప్రతి కార్మికుడు పొందేలా ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ సహకారం అందిస్తుందని, కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు బీమా తదితర ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని, కార్మికుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా ఫెడరేషన్ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మెయిన్ భాష మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ ముఖ్య నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మణికంఠ, ఎండీ రఫీ, నందరం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు, మల్లేష్, చైతన్య, శ్రీనివాస్ గౌడ్, అక్బర్, నవీన్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.





# గీతం 'సెలెస్టియా 2026'తో ఫ్రెషర్స్‌కు స్వాగతం

**స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో స్నేహభావంతో నిండిన ఉత్సాహభరితమైన వేడుక**

**పటాన్చెరు, ఆగస్టు 14 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'సెలెస్టియా 2026' ఫ్రెషర్స్ పార్టీని ఆగస్టు 14న నిర్వహించింది. సంగీతం, నృత్యం, వినోదం, స్నేహభావంతో నిండిన ఉత్సాహభరితమైన వేడుక తో 2026-27 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఈ వేడుకతో స్వాగతం పలికింది. ఈ కార్యక్రమం ఫ్రెషర్స్ కు తమ సీనియర్లు, సహచరులతో కలిసి మాట్లాడటానికి, కొత్త స్నేహాలను పెంచు కోవడానికి, గీతం కమ్యూనిటీలో భాగం కావడానికి ఒక ఉత్సాహభరతిమైన వేదికను అందించింది. ఉత్సాహభ రితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, ఆసక్తి కరమైన ఆటలు, సంగీతం, అనేక సరదా కార్యకలాపాలతో ప్రాంగణం కళకళలాడుతూ, పండుగ వాతావరణాన్ని సృష్టించి ంది. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ గ్లామరస్ ర్యాంప్ వాక్. ఇక్కడ ఫ్రెషర్స్ తమ ఆత్మవిశ్వాసం, హుందాతనం, వ్యక్తి త్వం, శైలిని ప్రదర్శించారు. వారి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ఉత్తేజకరమైన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గీతం నాయకుల చేతుల మీదుగా మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్లకు సత్కారం చేయడంతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ నాయకత్వం మాట్లాడుతూ, కొత్త విద్యార్థుల కోసం ఆసక్తికరమైన, స్వాగత పూర్వకమైన వేదికను ఏర్పాటు చేసినందుకు విద్యార్థి నిర్వాహకుల కృషిని అభినందించారు. 'సెలెస్టియా 2026' ఫ్రెషర్లకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, వారిలో జట్టు స్ఫూర్తిని, స్నేహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, గీతం సమాజం పట్ల బలమైన అనుబంధ భావాన్ని పెంపొందించిందని వారు పేర్కొన్నారు. గీతంలో తమ విద్యా ప్రయాణానికి ఆరంభాన్ని అందించినందుకు ఫ్రెషర్లు తమ సీనియర్లకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.





# బ్రహ్మోత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

అల్వాల్, ఆగస్టు 14( నినాదం): ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంక టేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహ ణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటే శ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావే శంను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి శనివారం నుంచి శ్రావణ శుద్ధ చతుర్దశి బుధవారం వరకు 22ఆగస్టు 2026 నుండి 26 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు .ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 22వ తేదీ శనివారం కోయిల అల్వార్



తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్వీక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును. 23 వ తేదీ ఆదివారం ,గరుడ హోమం,24వ తేదీ సోమవారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం ,స్వామివారి కళ్యాణ మహోత్సవంలి నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 25వ తేదీ మంగళవారం సుదర్శన హోమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం ,శ్రీ పుష్పయాగం,ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు. 26వ తేదీ బుధవారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ , ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ , రాందాస్ సంతోష్ మాజీ సభ్యులు హేమంత్ కుమార్ ,గణేష్ (కన్నా)రవీంద్ర రెడ్డి, భక్తులు జి వి గాంధీ, కృష్ణ రెడ్డి, జీడి సంపత్, ఎస్ రాజు, వెంకటా చారి, సూర్య కుమారి , రమేష్,శారద ,తదితరులు పాల్గొన్నారు. గరుడ హోమం ఈ ఆలయంలో చాలా విశేషం సంతానం లేని వారు ఇక్కడ గరుడ హోమం పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుంది. కళ్యాణోత్సవం సేవా ఎంతో ప్రత్యేకత సంతరించుకున్నది ,కావునా భక్తులందరూ బ్రహ్మోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

# దిగ్భ్రాంతిని కలిగించిన రాగం సుజాత యాదవ్ ఆకస్మిక మృతి

**రామచంద్రపురం, ఆగస్టు 14 (నినాదం) :** రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు మాజీ చైర్‌పర్సన్ శ్రీమతి రాగం సుజాత యాదవ్ మృతి పట్ల రాజకీయ, సామాజిక వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఆమె ఆకస్మిక మరణం పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు. ఈరోజు ఆమె పార్థివదేహాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ అదర్శ్ రెడ్డి, భారతీనగర్



డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు అదర్శ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా సేవలో సుజాత యాదవ్ అందించిన అమూల్య మైన సేవలను వారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆమె అకాల మరణం కుటుంబ సభ్యులకు, బంధుమి త్రులకు, అభిమానులకు తీరని లోటని పేర్కొన్నారు. దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**ఆమనగల్లు, ఆగస్టు 14(నినాదం):** తలకొండపల్లిలోని శతాబ్ది సిల్వర్ స్ప్రింగ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. లయన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి, కాసు సీతమ్మ జ్ఞాపకార్థం లయన్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ సేవా కార్యక్రమంలో లయ న్స్ సభ్యులు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మానవతా



సేవకు ప్రతీకగా నిలిచింది. కార్యక్రమం విజయవంతానికి లయన్ అంజి రెడ్డి సమన్వయంతో కృషి చేశారు. ఈ సందర్భంగా లయన్ అంజి రెడ్డి మాట్లాడుతూ, "రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, "రక్తదానం అత్యంత విలువైన మానవతా సేవ. ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమైనవి. ప్రజా సేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం" అని అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు అవసరమైన సమయంలో ముందుకు వచ్చి సేవ చేయడం లయన్స్ క్లబ్ ప్రత్యేకత. రక్తదాన శిబిరాలతో పాటు వివిధ వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న లయన్స్ సభ్యుల కృషి అభినందనీయం" అని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేసినట్లు పి ఆర్ ఓ లయన్ పాషా తెలిపారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

### -మంచాల మండల అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14(నినాదం):** ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవంతో జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. దేశ స్వా తంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీ యుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రజలందరూ 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. మన దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది. విద్యార్థుల్లో దేశభక్తి, శాస్త్రీయ దృక్పథం, సామాజిక బాధ్యత, రాజ్యాంగ విలువలను పెంపొందించడం ఉపాధ్యాయులు ప్రధాన బాధ్యతగా స్వీకరించి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ద్వారా ప్రతి పేద, మధ్యతరగతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే నిజమైన దేశ సేవ అని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ పరిరక్షణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూఖుఫీ) నిరంతరం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతూ ముందుకు సాగుతోంది. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా "బలమైన ప్రభుత్వ విద్య -- బలమైన సమాజం -- బలమైన భారతదేశం" అనే సంకల్పంతో మనమంతా ఐక్యంగా ముందుకు సాగుదాం అని ఆయన పిలుపునిచ్చారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి : టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**ఆమనగల్లు, ఆగస్టు 14(నినాదం):** శ్రావణ మాసంలో అష్టలక్ష్ముల వరలక్ష్మి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించాలని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శ్రావణ మాసం అంటేనే భక్తి మాసం అని ఈ నెలలో అందరూ అష్ట లక్ష్మిల వరలక్ష్మి అమ్మ వారిని భక్తి శ్రద్దలతో పూజిస్తారని,అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, జ్ఞానం, ధైర్యం, విజయం సిద్ధిస్తాయని ఆయన ఆకాంక్షించారు. మొదటి శ్రావణ శుక్రవారం సందర్బంగా ఆయిళ్ళ పద్మశ్రీ శ్రీనివాస్ గౌడ్ దంపతులు భక్తి శ్రద్దలతో కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ అయన నివాసం లో వరలక్ష్మి వ్రతం భక్తి శ్రద్దలతో నిర్వహించి భక్తులకు అన్నప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆయిళ్ళ లక్ష్మమ్మ,సుమతమ్మ,ఉమాదేవి,తేజస్విని రవి గౌడ్, కరుణశ్రీ సుదర్శన్ గౌడ్, కల్పన దేవి రాజేష్ గౌడ్, హేమ సురేందర్ గౌడ్, జగన్ గౌడ్, ఫలానీష్, సుగంద్, వెంకటేష్, విజయ్, శ్రీనివాస్, మోహిత్, చంద్రతేజ్, శివ, వంశీ తదితరులు పాల్గొన్నరు.

## సేంద్రియ ఎరువులు వాడాలి : శ్రీనివాస్ గౌడ్

### -సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహణ



**ఆమనగల్లు, ఆగస్టు 14 (ని నాదం):** రైతులు పంటలకు సేంద్రియ ఎరువులు వాడేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు మండలం రామ్ నుంతల రైతు వేదికలో ఆత్మా పథకం ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రసాయన ఎరువుల దుష్ప్రభావాల గురించి వివరించారు. జీవామృతం, గణజీవామృతం వాడి నాణ్యమైన పంటలు పండించాలని ప్రోత్సహించారు. పంటలకు సేంద్రి య ఎరువులు వినియోగిం చాలన్నారు. రైతులు ప్రకృతి వ్యవసా యంపై మొగ్గు చూపాలన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను , ఏఈఓ మీనాక్షితో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎస్పి పార్టీ బలోపేతానికి కలిసి రావాలి

**-యు.రమేష్ బాబు**



**కొడంగల్, ఆగష్టు,14(నినాదం):** బిఎస్పీ పార్టీ బలోపేతానికి ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ప్రజలు కలిసి రావాలని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ యు.రమేష్ బాబు అన్నారు.శుక్రవారం కొడంగల్ మండలం లోని కస్తూరి పల్లి గ్రామంలో పార్టీ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో కొడంగల్ లో బిఎస్పీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కస్తూరి పల్లి గ్రామంలో అనేకమంది యువకులు పార్టీ లో చేరగా కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.నూతన కమిటీ గ్రామ అధ్యక్షుడు గా టి.ఎల్లప్ప ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గా కోట్రిక భీమప్ప, ప్రధాన కార్యదర్శిగా బిచ్చాల్ వెంకటప్ప, సహాయకార్యదర్శి గా గొల్ల రాములు, కోశాధికారిగా శ్రీనివాస్ ముదిరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వెంకటేశ్వర కాలనీలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



**ఎల్బీనగర్, ఆగస్ట్ 14,(నినాదం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర కాలనీలో రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కాలనీలోని 17 రోడ్లలో లయోలా హై స్కూల్, నావి హై స్కూల్, సాగరిక హై స్కూల్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని అత్యంత ఉత్సహంతో భరత్ మాతాకీ జై, వందేమాతరం అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించారు. ప్రతి ఇంట వందేమాతరం నినాదాలతో ప్రతి ఇంటిపై మన జాతీయ జెండాను ఉంచుకోవాలని ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గండు ధనంరెడ్డి, ఉపాధ్యక్షులు మునగాల నరేష్, ప్రధాన కార్యదర్శి పి.వి.ఎస్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి సోమ వెంకట్, సలహాదారులు తులసి కృష్ణమూర్తి, బిజ్జల కనకారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సురేందర్ రాజు, సోమ ప్రవీణ్, శ్రీనివాస్ కార్తీక్, వెంకటేశ్వర కాలనీ దేవాలయ వైస్ చైర్మన్ శాంతి ప్రసాద్, జనరల్ సెక్రెటరీ ఎం.ఎన్ రావు, కాలనీవాసులు పాల్గొని విజయవంతం చేశారు.

## అమనగల్లులో పోలీసుల తనిఖీలు



**ఆమనగల్లు, ఆగస్టు 14(నినాదం):** విజిబుల్ పోలిసింగ్,నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో అమన గల్లు బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాలలో పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. గురువారం సాయంత్రం నిర్వహించిన ఈ తనిఖీలలో బస్సులు, వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఎవరికైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

# సిగాచి బాధితులకు సంపూర్ణ న్యాయం చేయాలి

**- ముఖ్యమంత్రికి టీపీజేఏసీ బహిరంగ లేఖ**
**-సంగారెడ్డి జిల్లా సమస్యగా సిగాచి బాధితుల సమస్యను పరిష్కరించాలి**
**-తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) సంగారెడ్డి జిల్లా కమిటీ**



**సంగారెడ్డి ప్రతినిధి ఆగష్టు 14(నినాదం):** సిగాచి ఇండస్ట్రీస్ ఘోర ప్రమాదం జరిగి 13 నెలలు గడిచినా బాధిత కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరగకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) సంగారెడ్డి జిల్లా కమిటీ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖను విడుదల చేసింది.సంగారెడ్డి జిల్లా శాంతినగర్‌లోని టీపీటీఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ బహిరంగ లేఖను విడుదల చేశారు. ముఖ్యమంత్రి సంగారెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా, సిగాచి బాధిత కుటుంబాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ బహిరంగ లేఖను విడుదల చేసినట్లు టీపీజేఏసీ జిల్లా కమిటీ తెలిపింది.

1. 1కోటి పరిహారంలో రూ.58 లక్షలు ఇంకా పెండింగ్:
సిగాచి ప్రమాదంలో బాధితులైన 54 కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.1 కోటి పరిహారం పూర్తిస్థాయిలో అందలేదని, ఇప్పటివరకు రూ.42 లక్షలు మాత్రమే అందాయని, మరో రూ.58 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని టీపీజేఏసీ తెలిపింది.మిగిలిన రూ.58 లక్షలను వెంటనే విడుదల చేసి, 54 బాధిత కుటుంబాలకు ప్రకటించిన పూర్తి రూ.1 కోటి పరిహారం అందేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసింది.

2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇవ్వాలి:
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా 11 మంది బాధితులకు, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.1 లక్ష ఎక్స్‌గ్రేషియా 8 మంది బాధితులకు ఇంకా అందలేదని కమిటీ తెలిపింది.

3. ఈ పి ఎఫ్, ఈ డి ఎల్ ఐ ప్రయోజనాలు పెండింగ్‌లో ఉన్న బాధితులకు, అలాగే 25 మంది బాధితులకు పెండింగ్‌లో ఉన్న ఈ ఎస్ ఐ సి/ఈ ఎస్ ఐ ప్రయోజనాలను వెంటనే అందించాలని కోరింది.

4. ప్రమాదం తర్వాత కార్మికులను తొలగించడం అన్యాయం:లి
ప్రమాదం అనంతరం కంపెనీలో పనిచేస్తున్న పలువురు కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించారని, వారికి చట్టబద్ధంగా అందాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందలేదని టీపీజేఏసీ ఆరోపించింది.ప్రమాద సమయంలో కార్మికుల శ్రమతో సంస్థ లాభాలు పొందినప్పటికీ, ప్రమాదం తర్వాత వారిని వదిలించుకోవడం బాధ్యతారాహిత్యమైన చర్యగా కమిటీ పేర్కొంది.కంపెనీ నుంచి తొలగించబడిన కార్మికుల వివరాలను సేకరించి, వారికి చట్టబద్ధంగా అందాల్సిన వేతన బకాయిలు, ఈ పి ఎఫ్ , ఈ ఎస్ ఐ మరియు ఇతర ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరింది. కంపెనీ తన బాధ్యతల నుంచి తప్పించుకోకుండా సంబంధిత కార్మిక శాఖ ద్వారా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసింది.

5.తీవ్రంగా గాయపడిన ముగ్గురికి 50 లక్షల పరిహారం ఇవ్వాలి:
ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేష్ కుమార్ చౌదరి, సుష్మ, దివ్యలకు ప్రస్తుతం ఇచ్చిన రూ.10 లక్షల పరిహారం సరిపోదని టీపీజేఏసీ పేర్కొంది.
వారి గాయాల తీవ్రత, భవిష్యత్తు వైద్య ఖర్చులు, ఉపాధి నష్టం, శారీరక--మానసిక వేదనను పరిగణనలోకి తీసుకొని పరిహారాన్ని రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రిని కోరింది.అలాగే ఉన్నత విద్యావంతులైన సుష్మ, దివ్యలకు వారి విద్యార్హతలకు తగిన విధంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ఫార్మాస్యూటికల్ కంపెనీలలో శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

ముఖ్యమంత్రి స్థాయిలో ప్రత్యేక సమీక్ష చేయాలి
సిగాచి ప్రమాదం జరిగి 13 నెలలు గడిచినా బాధితులు ఇంకా పరిహారాలు, ప్రభుత్వ సహాయం, చట్టబద్ధ ప్రయోజనాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండకూడదని టీపీజేఏసీ స్పష్టం చేసింది.సిగాచి బాధితుల సమస్యను సంగారెడ్డి జిల్లా ప్రత్యేక సమస్యగా పరిగణించి, ముఖ్యమంత్రి స్థాయిలో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, అన్ని పెండింగ్ ప్రయోజనాలను నిర్ణీత గడువులోగా అందించేలా చర్యలు తీసుకోవాలని టీపీజేఏసీ కోరింది.ఈ కార్యక్రమంలో టీపీజేఏసీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ వై. అశోక్ కుమార్, కో-ఆర్డినేటర్ శ్రీధర్ మహేంద్ర, కో-కన్వీనర్లు ఆర్. లక్ష్మి, ఏ. మానస, ఎం. చంద్రారెడ్డి, ఎస్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలి

**-సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి**



**తొగుట, ఆగస్టు 14 (నినాదం):** తొగుట మండలంలోని సొసైటీ కార్యాలయంలో పాలకవర్గంతో సర్వసభ్య సమావేశాన్ని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ బలోపేతానికి రైతులందరూ కృషి చేయాలని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే సొసైటీ మరింత బలోపేతం అవుతుందన్నారు. సమావేశంలో ముఖ్య విషయమై దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. నష్టాలలో ఉన్న సొసైటీని లాభాల బాటలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తే సొసైటీ మరింత మెరుగుపడుతుందన్నారు. ఈ సంవత్సర కాలంలో ఎస్ టి. లోన్లు 31 లక్షలతో పాటు ఎల్ టి. లోన్లు దాదాపుగా 15 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు.రైతులకు కావలసిన ఎరువులు సొసైటీ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, డైరెక్టర్లు ఎర్రన్న గారి శ్రీనివాస్ రెడ్డి,చెప్యాల నారాయణరెడ్డి, ఎన్నం మహిపాల్ రెడ్డి, చింతమడక శ్రీధర్, అల్వాల కృష్ణ గౌడ్,పాత్కుల ఎల్లయ్య, సీఈఓ గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**కల్వకుర్తి, ఆగస్టు 14 (నినాదం):** కల్వకుర్తి మండలంలో ఈనెల 16 నుండి పాత కృష్ణవేణి జూనియర్ కాలేజ్ (తాహసీల్దార్) కార్యాలయం ఎదురుగా లో రెండో విడత ఎస్ ఐ కానిస్టేబుల్ శిక్షణ తరగతులు ప్రారంభం కావడం జరుగుతుంది కావున కల్వకుర్తి మండలం లోని నిరుద్యోగ ఆసక్తిగల యువతి యువకులు 63 005534 67 గల నెంబర్ ని సంప్రదించి మీ పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మొదటి విడత ఎస్ఐ కానిస్టేబుల్ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగించుకొని రెండవ విడత శిక్షణ తరగతులు నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ, పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న అభ్యర్థులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఐ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ నిర్వహించ డం జరుగుతుందన్నారు.పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు అవసరమైన రాత పరీక్ష, జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ తదితర అంశాల్లో నిపుణులచే శిక్షణ అందించడంతో పాటు, అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా మార్గదర్శకత్వం కల్పిస్తున్నామని ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఖరీదైన కోచింగ్ తీసుకోలేని ప్రతిభావంతులైన యువతకు ఈ ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.